Nava Telangana

Dt 03/11/17.

**శ్రామిక సౌందర్యం...**
**అమీర్‌పేట మెట్రో స్టేషన్**

- వేగంగా స్టేషన్ ఇంటర్‌ఛేంజ్ పనులు
- రూ.250కోట్లతో ప్రత్యేకంగా నిర్మాణం
- 800మంది శ్రమతో పూర్తవుతున్న పనులు



## శ్రామిక సౌందర్యం...

# అమీర్‌పేట మెట్రోస్టేషన్

- వేగంగా స్టేషన్ ఇంటర్‌ఛేంజ్ పనులు
- రూ.250 కోట్లతో ప్రత్యేకంగా నిర్మాణం
- 800 మంది శ్రమతో పూర్తవుతున్న పనులు
- ఇంజనీరింగ్, కార్మికుల నైపుణానికి నిదర్శనం

**నవతెలంగాణ – సిటీబ్యూరో**

ఎల్బీనగర్–మియాపూర్ కారిడార్–3, నాగోల్–రాయదుర్గం కారిడార్–1లను కలుపుతూ ప్రత్యేకంగా అమీర్‌పేట ఇంటర్‌ఛేంజ్ స్టేషన్ నిర్మిస్తున్నారు. మెట్రో ప్రాజెక్టులో ఇంటర్‌ఛేంజ్ స్టేషన్లు ఎంజీబీఎస్, పరేడ్‌గ్రౌండ్ వద్ద నిర్మిస్తున్నారు. ఈ రెండు స్టేషన్ల కంటే అమీర్‌పేట స్టేషన్ ప్రత్యేకతలతో కూడుకున్నది. సుమారు రూ.250 కోట్లతో నిర్మిస్తున్న అమీర్‌పేట ఇంటర్‌ఛేంజ్ స్టేషన్‌లో ఒకేసారి ఆరువేల మంది ఉండేలా రెండు లక్షల చదరపు అడుగుల్లో నిర్మిస్తున్నారు. ప్లాట్ ఫారం ఎత్తు 92 అడుగులు ఉండగా, దాని పైకప్పు ఎత్తు 112 అడుగులతో అత్యాధునికమైన విమానాశ్రయాన్ని తలపించేలా నిర్మించారు. కేరళ రాష్ట్రం, తిరుచ్చిరాపల్లిలోని ప్రత్యేక నిర్మాణ ఏజెన్సీ ఆధునికమైన ఉక్కు స్తంభాలతో రూఫింగ్ నిర్మాణం చేస్తుంది. స్టేషన్ ప్రధాన ప్రాంగణం ఆధునికంగా ఉండేందుకు జాగ్వార్ గోధుమ వర్ణం గ్రానైట్ ఫ్లోరింగ్‌తో అద్భుతమైన నిర్మాణాన్ని చేపడుతున్నారు. కారిడార్–3, కారిడార్–1 రవాణా అవసరాలను అనుసంధానం చేస్తూ రెండు కారిడార్లు ఒక దానిపై ఒకటి వెళ్లేవీలుగా ప్రతి స్థాయినీ రెండుగా విభజిస్తూ నిర్మాణం చేపట్టారు.



### రెండు మార్గాలను వీక్షించే అవకాశం

అమీర్‌పేట ఇంటర్‌ఛేంజ్ స్టేషన్‌లో నిల్చుంటే ఒకేసారి రెండు మార్గాల్లో వెళ్లే మెట్రో రైళ్లను వీక్షించే విధంగా నిర్మించారు. ఒక కారిడార్ నుంచి మరొక కారిడార్‌లోకి మారేందుకు వీలుగా లిఫ్టులను, ఎస్కలేటర్లను ఏర్పాటుచేశారు. అదేవిధంగా ఒక ప్లాట్ ఫారం నుంచి ఇంకొక ప్లాట్ ఫారానికి సులువుగా మారడం కోసం సాధారణ ప్రయాణికులకే కాకుండా నిరక్షరాస్యులు, అంగవైకల్యం ఉన్నవారికి సైతం సులభంగా అర్థమయ్యేలా సంకేతాలను, ప్రత్యేక ప్రకటనా సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతిరోజు సుమారు 30 వేల మంది రాకపోకలు సాగించేందుకు వీలుగా ప్రత్యేక సౌకర్యాలను కల్పించారు. అమీర్‌పేట ఇంటర్‌ఛేంజ్ స్టేషన్‌కు 16 లిఫ్టులు, 12 ఎస్కలేటర్లు, 12 మెట్ల మార్గాలున్నాయి. ఏ సమయంలోనైనా కనీసం ఆరువేల మంది ప్రయాణికులు సులువుగా ప్రయాణించే వీలుగా లిఫ్టులు, ఎస్కలేటర్లు, మెట్ల మార్గాలను నిర్మించడం విశేషం. హైటెక్ సిటీ వైపు, మియాపూర్ వైపు, సికింద్రాబాద్ వైపు,

నగరంలోని మెట్రోస్టేషన్లు ఆధునిక విమానాశ్రయాలను తలపిస్తుంటే.. అమీర్‌పేట ఇంటర్‌ఛేంజ్ మెట్రోస్టేషన్ అంతకు రెండింతలు అనిపించనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో గల మెట్రోస్టేషన్ల కంటే భిన్నంగా ప్రపంచస్థాయి ప్రమాణాలతో అత్యాధునికమైన వసతులతో ఈ స్టేషన్ రూపుదిద్దుకుంటోంది. సుమారు రెండేండ్లుగా సాగుతున్న ఈ పనులు మరో నాలుగు రోజుల్లో పూర్తవ్వనున్నాయి. రెండు లక్షల చదరపు అడుగులతో రూపుదిద్దుకుంటున్న అమీర్‌పేట స్టేషన్ పనుల వెనుక ఇంజనీర్లు, 800 మంది కార్మికుల నిర్విరామ శ్రమ దాగి ఉంది. హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్), ఎల్అండ్‌టీ ఇంజనీర్ల మేధస్సుకు, ఆలోచనాశక్తికి, కార్మికుల శ్రామిక సౌందర్యానికి ప్రతిరూపంగా అమీర్‌పేట ఇంటర్‌ఛేంజ్ స్టేషన్ నిలువనుంది.

ఎల్బీనగర్ వైపు వెళ్లేందుకు అమీర్‌పేట ఇంటర్‌ఛేంజ్ స్టేషన్ కేంద్రంగా ఉంది. రానున్న కాలంలో అత్యంత రద్దీ గల స్టేషన్‌గా అమీర్‌పేట ఇంటర్ ఛేంజ్‌స్టేషన్ మారనుండడంతో అందుకనుగుణంగానే నిర్మించారు.

